# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 19 డిసెంబర్2024

Digital Edition






## కేటీఆర్ నీకో దండం సామి, సపోర్ట్ వద్దు , సైలెంట్ గా ఉండు

ప్రజా గొంతుక డెస్క్ కేటీఆర్ పేరు చెప్తే ఇప్పుడు అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఫైర్ అయిపోతున్నారు. ముందు కేటీఆర్ తమకు మద్దతు ఇస్తున్నాడు అని భావించిన అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఇప్పుడు అల్లు అర్జున్ ను ఇరికిస్తున్నారు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో కేటీఆర్ కావాలనే రెచ్చగొట్టాలని చూస్తున్నారని%ా% ఇక సినిమా వాళ్లు తనకు విలువ ఇవ్వటం లేదు అనే భావనలో కూడా రేవంత్ రెడ్డి ఉన్నారని ఈ టైం లో కేటీఆర్ చేస్తున్న కామెంట్స్ అల్లు అర్జున్ ను మరింత ఇబ్బంది పెట్టడం ఖాయమని ఫ్యాన్స్ వర్రీ అయిపోతున్నారు. అందుకే తెలంగాణ పోలీసులు ఈ విషయంలో చాలా పట్టుదలగా ఉన్నారని అంటున్నారు. కేటీఆర్ మద్దతు ఇవ్వకపోయినా పర్వాలేదని పదేపదే మీడియాలో ఈ వ్యాఖ్యలు చేయవద్దని అల్లు అర్జున్ అభిమానులు రిక్వస్ట్ చేస్తున్నారు.సినిమా పరిశ్రమతో కేటీఆర్ కు మంచి సంబంధాలు ఉన్న విషయం అందరికీ ఒక ఐడియా ఉంది. కానీ ఇప్పుడు పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగోకి వెళ్లే వ్యక్తి కావడంతో కేటీఆర్ కాస్త నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని కోరుతున్నారు ఫ్యాన్స్. ఇక అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ రద్దు చేయాలని సుప్రీంకోర్టు కు కూడా తెలంగాణ పోలీసులు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. అరెస్ట్ తర్వాత హైకోర్టులో బెయిల్ రావడంతో తెలంగాణ పోలీసులు అల్లు అర్జున్ విషయంలో కాస్త సీరియస్ గానే అడుగులు వేస్తున్నారు. అటు సంధ్య థియేటర్ యాజమాన్యం కూడా ఇప్పుడు ఈ విషయంలో ఇబ్బంది పడుతోంది. మరి భవిష్యత్తులో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయో చూడాలి. ఈ వివాదమైతే ఇప్పట్లో ముగిసిపోయేలా కనపడటం లేదు.



## ఛలో రాజ్ భవన్..


### అధికార కాంగ్రెస్ ఆందోళన..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ నేడు చలో రాజభవన్ కు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో నెక్లెస్ రోడ్ లో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు భారీగా తరలివచ్చారుగౌతమ్ అదాని ఆర్థిక అవకతవకలతో దేశ ప్రతిష్ట దిగజారినా భారత ప్రధాని నరేంద్ర మోదీ దీనిపైన స్పందించడం లేదని కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే.ఈ సమయంలో కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలు పిలుపుతో తెలంగాణ రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ నిరసన నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నేడు టిపిసిసి చలో రాజభవన్ కు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో నెక్లెస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ శ్రేణులు చలో రాజభవన్ కు రంగంలోకి దిగారు. అమెరికాలో అదానిపై నమోదైన కేసుల్లో విచారణ జరపాలని, జెపిసి వేసి విచారణ చేయాలని ఈ క్రమంలో డిమాండ్ చేస్తున్నారు.అంతేకాదు మణిపూర్లో తీవ్రమైన శాంతిభద్రతల సమస్య ఉన్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటివరకు సందర్శించక పోవడాన్ని కూడా నిరసిస్తూ నేడు చలో రాజభవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇక చలో రాజ్ భవన్ నిరసన ర్యాలీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసిసి ఇన్చార్జి దీపా దాస్ మున్షి తో పాటు మంత్రులు ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొననున్నారు.భారీ జన సమీకరణతో చలో రాజభవన్ కు వెళ్లాలని తద్వారా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రధాని నరేంద్ర మోదీ మౌనాన్ని ప్రజలకు తెలిసేలా ఎండగట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఈ కార్యక్రమం రాష్ట్ర రాజకీయాలలో కొత్త ఉత్కంఠను రేకెత్తిస్తుంది. రాష్ట్రంలో అధికార పార్టీ చేస్తున్న ఆందోళన అన్ని వర్గాలలోను ఆసక్తిని రేకెత్తిస్తుంది.



## ఆ పేరు పలికే అర్హతే లేదు..

ప్రజా గొంతుక డెస్క్ అంబేద్కర్‌కు మాటిచ్చి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ఆరోపించారు.ఢిల్లీలో పార్లమెంట్ శీతాకాల సమావేశాలుజరుగుతున్నాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానించిందని హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను ట్విట్టర్ పోస్ట్ చేశారు. దీనిపై ఆయన.. అంబేద్కర్‌ను పార్టీలో అవమానించింది కాంగ్రెస్ అని, అంబేద్కర్ పార్టీని వీడేలా అగౌరవపరిచింది కాంగ్రెస్ అంటూ.. చివరికి, “కాంగ్రెస్‌లో చేరడమంటే ఆత్మహత్య చేసుకోవడమే” అనేంతలా అణగారిన వర్గాలకు ద్రోహం చేసింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. అంతేగాక అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లింది బీజేపీ అని, ఆయనకు స్మారకాలు నిర్మించి గౌరవించుకున్నది బీజేపీ అని, కాంగ్రెస్‌కు అంబేద్కర్ పేరులోని ‘అ’ కూడా పలికే అర్హత లేదని కేంద్రమంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు.



## పింఛన్లపై కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. అయితే కొన్ని జిల్లాల్లో అనర్హులు పెన్షన్లు తీసుకుంటున్నట్లు గుర్తించారు. అర్హత లేకపోయినా పించన్లు తీసుకుంటున్నట్లు తేలింది. దీంతో అలాంటి వారి పింఛన్లు కట్ చేయాలని ఏపీ సర్కారు డిసైడ్ అయింది. ఈ క్రమంలోనే ముందుగా వారికి నోటీసులు జారీ చేస్తోంది.అర్హత లేకపోయినా పింఛన్లు తీసుకుంటున్న వారికి ముందుగా నోటీసులు జారీ చేస్తోంది ఏపీ గవర్నమెంట్. నోటీసులు ఇచ్చి వారి నుంచి వివరణ తీసుకుంటారు అధికారులు. ఆ తర్వాత లబ్ధిదారుల వివరణలో వాస్తవం ఉంటే పింఛన్ కంటిన్యూ చేస్తారు. ఒకవేళ వివరణలో క్లారిటీ లేకపోతే మాత్రం వాళ్ల పెన్షన్ రద్దు చేస్తారు.దీనికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు సెర్ప్ సీఈవో వీరపాండ్యన్. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ వార్డు సచివాలయాల కార్యదర్శులకు సర్కారు నుంచి సూచనలు వెళ్లాయి.ఏపీ వ్యాప్తంగా అనర్హులందరికీ నోటీసులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అర్హత లేకపోయినా పింఛన్లు తీసుకుంటున్న వారికి నోటీసులు అందనున్నాయి. పెన్షన్ పొందేందుకు ఏం అర్హత ఉందో చెబుతూ లబ్ధిదారులు వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ అర్హతను నిరూపించుకోకపోతే వాళ్ల పింఛన్ కట్ అవుతుంది. నిర్దేశించిన గడువు లోపు వివరణ ఇవ్వకపోతే వాళ్ల పింఛన్‌ను హోల్డ్‌లో పెడతారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద సెర్ప్ ఆధ్వర్యంలో రీసెంట్‌గా గవర్నమెంట్ జిల్లాకో సచివాలయ పరిధిలో తనిఖీలు నిర్వహించింది. ఇందులో 563 మంది అనర్హుల్ని గుర్తించింది. వాళ్లందరికీ నోటీసులు జారీ చేయనున్నారు. వీళ్లంతా ఇచ్చే వివరణ తర్వాతే డెసిషన్ తీసుకుంటారు.

## కేంద్రంపై రాహుల్ గాంధీ ఆగ్రహం..



ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ పారదర్శకంగా వ్యవహరించకుండా, చట్ట ప్రకారం జరిగే వ్యాపారాలనుపట్టించుకోకపోవడంతో..ఆశ్రి త పెట్టుబడిదారీ విధానానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ అవలంభించే ఇలాంటి చర్యలతో దేశంలో తయారీ రంగం రోజురోజుకు మరింత బలహీనపడుతోంది, కరెన్సీ విలువ క్రమంగా పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, రికార్డు స్థాయిలో గరిష్ఠ వాణిజ్య లోటు, అధిక వడ్డీ రేట్లు పెరిగాయని పేర్కొన్నారు. వస్తువుల వినియోగం తగ్గి ద్రవ్యోల్బణం పెరుగుదల వంటివి చూస్తున్నామని రాహుల్ గాంధీ మండిపడ్డారు. అయితే, దేశంలో వాణిజ్య లోటు, దిగుమతులు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోతున్నాయని వస్తున్న వార్తా కథనాలను గుర్తు చేస్తూ.. కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వాలు క్రోనీ క్యాపిటలిజం విధానాలకు ప్రాధాన్యమిస్తే ఎలా అని ప్రశ్నించారు. గత నవంబరులో దేశీయ వాణిజ్య ఎగుమతులు ఏడాది క్రితం ఇదే నెలతో పోలిస్తే 4.85 శాతం తగ్గి 32.11 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాని చెప్పుకొచ్చారు. అలాగే, దిగుమతులు 27 శాతం పెరిగి రికార్డు స్థాయి 69.95 బిలియన్ డాలర్లకు చేరుకుందని పేర్కొన్నారు. దీంతో వాణిజ్య లోటు 37.84 బిలియన్ డాలర్లకు చేరుకుందన్నారు. ఇది జీవనకాల గరిష్ఠ స్థాయి అని రాహుల్ గాంధీ వెల్లడించారు.



# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

ప్రజా గొంతుక పెబ్బేరు


తేదీ:18/12/2024 10 వ. వార్డు పెబ్బేరు మున్సిపాలిటీ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన,ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేద లనే ముమ్మ టీకి ఎంపిక చేసి, వారికే ప్రభుత్వం ఫలాలు అందే విధంగా చర్యలు చేపడతామని,దళారుల మాట విని మోసపోవద్దని, నిజమైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ లో ప్రభుత్వ అధికారులకు, ప్రజలు సహకరించాలని నేడు పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని10 వ. వార్డులో పలు నిరుపేద కుటుంబాల ఇండ్లను పరిశీలించి, వారికి కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు చేసే విధంగా అధికారుల దృష్టి కి తీసు కు వెళ్తారని నిరుపేద కుటుంబాలను పరిశీలించిన, అనంతరం వారికి భరోసా కల్పించిన వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు గౌడ్ ఈ కార్యక్రమంలో ఇతరులు పాల్గొన్నారు.




# చర్ల మార్కెట్ కమిటీ పదవిపై పత్రికల్లో వస్తున్న కథనాలను ఖండిస్తున్నాం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా టి.పి.సి.సి స్టేట్ నెంబర్ నల్లపు దుర్గాప్రసాద్. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళి కృష్ణ ఆధ్వర్యంలో మీడియా సోదరులకు తెలియజేయడం ఏమనగా కాంగ్రెస్ పార్టీ సభ్యులంతా కలిసే పనిచేస్తున్నారు పత్రికలలో వచ్చే కథనాలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా ఒక తాటిపై పనిచేస్తున్నారని ఈ విషయం మీడియా మిత్రులు గమనించాలని తెలిపారు.చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి విషయంపై వస్తున్న కథనాలను చర్ల మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు.ఎటువంటి సమస్య వచ్చిన అధిష్టానం మేరకు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్. పొదేం,వీరయ్య భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు నిర్ణయం మేరకు త్వరలో చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి విషయం త్వరలో ప్రకటిస్తారని తెలియజేశారు.ఎటువంటి గ్రూపులు లేవని కాంగ్రెస్ పార్టీ అంతా మమేకమై కలిసికట్టుగా పనిచేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి.నాయకులు మడకం పద్మ.విజయ్ నాయుడు ఇర్పా శీను.పొగాకు సత్తిబాబు.కుమార్ వెంకట్.వెంకటేశ్వర్లు.భాస్కర్. రాజా సర్కార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# రామాలయ గజ స్తంభ పునర్నిర్మానానికి మోక్షం ఎన్నడో.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 18:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని పురాత దేవాలయంగా ప్రసిద్ది చెందిన శ్రీ కోదండ రామాలయంలో గజ స్థంభం గత కొన్ని నెలల కిందట పడిపోవడంతో నేటి వరకు పునర్ నిర్మించలేదు. గజ స్థంభం లేక పూజలు అందుకుంటున్న శ్రీ కోదండ రాముడు కావున శ్రీ కోదండ రామాలయ గజ స్థంభ నిర్మాణానికి గ్రామ పెద్దలు,దాతలు, సహాయ సహకారలు అందించాలని కోరుకుంటున్న శివంపేట మండల గ్రామ ప్రజలు, భక్తులు శ్రీరామనవమి మరికొన్ని నెలల్లో సమీపిస్తున్న తరుణంలో నూతన గజ స్తంభ నిర్మాణం చేపట్టాలని కోరుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే లో పాల్గొన్న వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



కత్రీయాల గ్రామములో ఇందిరమ్మ సర్వే వివరాలు అడిగి తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య.వర్ధన్నపేట మండలంలోని,కత్రియాల గ్రామములో గ్రామ పంచాయితీ సెక్రటరీ బూస్సా శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న క్రమములో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పాల్గొని పంచాయతీ కార్యదర్శిని,సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామాలలో ఇంటింటి సర్వే కోసం వస్తున్న అధికారులకు ప్రజలు తమ వివరాలు చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల సూర్యాపేట జిల్లా జెఏసి అధ్యక్షునిగా కోడి సైదులు యాదవ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా కోడి సైదులు యాదవ్ నియమితులయ్యారు.జిల్లా కేంద్రంలోని బ్రహ్మండపల్లి కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర జెఏసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారుల జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల సోమయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కొట్లాడి తెలంగాణ ను సాధించామని 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన లో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు

# తెలంగాణ ఉద్యమకారుల సూర్యాపేట జిల్లా జెఏసి

ఉపాధ్యక్షులుగా మామిడి శెట్టి అంజయ్య ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా మామిడి శెట్టి అంజయ్య ను నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సాధనలో ఎన్నో పోరాటాలు చేశామని అయినా ఉద్యమకారులకు గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని వాపోయారు.తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జెఏసి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోడి సైదులు యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# డిసిసి ఉపాధ్యక్షున్ని సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్


వలిగొండ, డిసెంబర్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ వలిగొండ కార్యాలయమును బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సందర్శించడం జరిగింది.వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బల్గూరి వెంకట్ రెడ్డి,కార్యదర్శి దేశపాక కృష్ణస్వామి కోశాధికారి మార్క భగవంత గౌడ్, మీడియా ప్రతినిధి సంగిశెట్టి క్రిస్టఫర్, సభ్యులు బొడిగే సుదర్శన్, నీలం నరేందర్, జర్నలిస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







Cell : 9030434200
TELANGANA B.C. BAHUJANA SANKSHEMA
(Regd.No: 134/015)
iri Vijay Kumar
der & State President

# బిసి బహుజన సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా రాజేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన కర్రు రాజేందర్ నియమితులయ్యారు.ఈమేరకు బుధవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ బీసీలను రాజ్యాధికారం వైపు నడిపించే విధంగా వారిని చైతన్య పరుస్తూ ముందుకెళ్లాలని రాజేందర్ కు సూచించారు.హక్కుల సాధన కోసం బీసీలు ఉద్యమించాలని అన్నారు.కాగా జిల్లా కార్యదర్శిగా నియమితులైన కర్రు రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఉపయోగించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొక్కో గేమ్ టోర్నమెంట్లో కప్పును కైవసం చేసుకున్న పాల్తితండ యువకులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం:డిసెంబర్:18

నల్లగొండ జిల్లా స్థాయిలో కొక్కో గేమ్ టోర్నమెంట్ సి ఎం కప్పును కైవసం చేసుకున్నారు.ఈ ఆట ప్రదక్షణలో పాల్గొన్నా పాల్తితండ యువ ఆటగాళ్ళు పాల్తి లక్ష్మణ్ నాయక్ పాల్తి చరణ్, నేనావత్ శివ,పాల్తి రవీందర్, కొడావత్ చంద్రశేఖర్, కొడావత్ మధు,మరియు తదితరులు కొక్కొ గేమ్ గెలుచుకోవడం జరిగింది వారికి పాల్తి తండ గ్రామం తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్న గ్రామస్తులు

# తెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు

సంగిశెట్టి క్రిస్టఫర్భువనగిరి డిసెంబర్ 18 ప్రజా గొంతుక.ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రం అంటేనే త్యాగాలు పోరాటాలు మరి అలాంటి పోరాటాలు త్యాగాలు చేసిన త్యాగధనులను నేటి వరకు గుర్తించకపోవడం దుర్మార్గమని గుర్తించడంలో ఎందుకు ఆలస్యం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్.బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు అనేకమంది త్యాగదనులు పోలీసుల చేతుల లాఠీ దెబ్బతిని చేతులు విరిగి కాళ్ళు విరిగి జైలు జీవితం గడిపి నష్టపోయారని అలాంటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాలు ఇంటి స్థలం 25వేల రూపాయల పెన్షన్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వానికి డిమాండ్.చేశారు.

# కుమార్తె జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయం..

రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత ఎడ్ల రాజు..ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 18.12.24.కరుణాకర్.




కామారెడ్డి జిల్లా టేక్రియాల్ గ్రామానికి చెందిన ఎడ్ల రాజు వారి కుమార్తె ఎడ్ల జ్ఞాన శ్రీ జన్మదిన సందర్భంగా రక్తదానం ఎంతో అభినందనీయమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎడ్ల రాజు ఓ నెగటివ్ రక్తం కలిగిన రక్తదాత అని చాలా సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి మానవత్వాన్ని చాటడం జరిగిందని,అదేవిధంగా ఈ రోజు తన కుమార్తె ఎడ్ల జ్ఞాన శ్రీ జన్మదినము సందర్భంగా రక్తదానం చేయడం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు,వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.రక్తదానానికి మించిన దానం ప్రపంచంలో మరొకటి లేదని రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మంచి మనసుతో రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు.రక్తదాత ఎడ్ల రాజుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం,చంద్ర గౌడ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది జీవన్, వెంకటేశ్ లు పాల్గొనడం జరిగింది.

# రైతుల సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 18 నర్సంపేట



అశోక్ నగర్ మరియు అయోధ్య నగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న క్రమంలో తక్కల్లపల్లి రవీందర్ రావు రైతులతో మాట్లాడిన సందర్భంలో రైతులు కొనుగోలు సక్రమంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందిఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో కి చెందిన కాకతీయ రైతు సంఘం మరియు అయోధ్యనగర్ గ్రామంలోఅయోధ్య నగర్ రైతు సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సెంటర్ ఇన్చార్జిలకు తగు సూచనలు ఇచ్చిన రవీందర్ రావుఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ... రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారుఇట్టి కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ఏఎంసిడైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపనిఅయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు యూత్ అధ్యక్షులు కూస మునీందర్ బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ కర్ల రాజేందర్ ఈసం నరసయ్య బుర్ర మురళి వాడపల్లి రాజు ఆలకుంట రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# తీవ్ర గాయాల పాలైన సెంట్రింగ్ కార్మికుడికి నష్టపరిహారం ఇప్పించిన సిఐటియు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18 ( ప్రజా గొంతుక )



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన గైక్వాడ్ బాలాజీ భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాస నగర్ కాలనీలో నాలుగవ అంతస్తులో సెంట్రింగ్ చెక్క కొడుతూ ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళ్లు వెన్నుపూస విరిగిపోయాయి.ఇంటి యజమాని వెంకటరెడ్డి నిజాంపేట్ లో ఒక ప్రైవేటు హాస్పటల్లో చేర్పి వైద్యం ఖర్చులు చెల్లించి హాస్పటల్ నుండి వెళ్లిపోవడం జరిగింది.హాస్పిటల్ యాజమాన్యం రోగిని వెంటనే తీసుకెళ్లాలని ఒత్తిడి తేగా దిక్కుతోచని సెంట్రింగ్ కార్మికుడి కుటుంబ సభ్యులు సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులని కలసి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేశారు. వెంటనే స్పంధిచిన సిఐటియు నాయకులు హాస్పటల్ కు చేరుకొని ఇంటి యజమానితో చర్చించి ఐదు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు హాస్పిటల్లో వైద్య ఖర్చులకి మూడు లక్షల రూపాయలు ఇప్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు లేకపోవడం వల్ల ఇంటి యజమానుల బిల్డర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడ వలసి వస్తుందని దాదాపు మన రాష్ట్రంలో 50 లక్షల మంది అసంఘటిత రంగంలో మేస్త్రీలు పారకాళ్లు, సెంట్రింగ్ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు కార్పెంటర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత కల్పించి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని తీవ్ర గాయాలతో మంచానికే పరిమితమైన కార్మికుల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పసుల అంజయ్య, నాయకులు ఐలాపురం, రాజశేఖర్, శంకర్, చంద్రశేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్షిప్ లో ఎస్ కే 8 ఎస్ కూల్ స్పోర్ట్స్ అకాడమీకి అరుదైన మోడల్స్ పథకాలు...

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18 ( ప్రజా గొంతుక )



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ బోరంపేటలో ఎస్ కే 8 ఎస్ కూల్ స్పోర్ట్స్ అకాడమీకి చెందిన 8 మంది పాల్గొన్నారు, శైలజ నాయుడు ఫౌండర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి మా కోచ్ రాజు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు.తమ అకాడమీలో వందమంది విద్యార్థులు రోజువారి ప్రాక్టీస్ చేస్తున్నారన్నారు. 62 నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్షిప్లో లో మా అకాడమీకి చెందిన విద్యార్థులు, వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 5000 మంది విద్యార్థులు పాల్గొన్నారు, అందులో 60 సెకండ్స్ నేషనల్ మార్తాను 42 కిలోమీటర్స్ గోల్డ్ మెడల్ సాధించిన చరిత రెడ్డి 500 మీటర్ రోడ్ వన్ లాక్ కాన్స్ మెడల్ అర్నావ్ అరుదైన మోడల్స్ లు పథకాలు సాధించి నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎస్ కే 8 ఎస్ కూల్ స్పోర్ట్స్ అకాడమీ చరిత రెడ్డి అర్నావ్ ను అభినందించి సన్మానించి సత్కరించారు. రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల జీతాలు తక్షణమే విడుదల చేయాలి. చల్లగుండ్ల సతీష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం నందు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల ఇన్చార్జ్ సామల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్ నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల అధ్యక్షులు చల్లగుండ్ల సతీష్ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.ఎన్నికల సందర్భంగా గెలవడం కోసం అనేక హామీలను ఇచ్చి ప్రజలని నమ్మించి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ డిమాండ్ చేశారు,చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మల్టీ పర్పస్ వర్కలను పర్మినెంట్ చేస్తామని,జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలోని తెలంగాణా ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా ఆ హామీల ఊసెత్తకుండా ఉండడమే కాకుండా గత మూడు నెలలుగా జీతాలు కూడా చెల్లించడం లేదని దుయ్యబట్టారు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 22(1) ప్రకారం కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల కల్పన నేరమని తక్షణమే మల్టిపర్పస్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.చర్ల మండలానికి కూడా ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చారని అవి కూడా ఏమాత్రం నిర్వహించలేదని మండిపడ్డారు ఆర్ఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు ఇస్తానని చెప్పారని డిగ్రీ కాలేజ్ నిర్మిస్తాననిహామీలు ఇచ్చి మరిచారని విమర్శించారు.

# పుష్ప 2 కలెక్షన్లల్లో 10 శాతం శ్రీతేజ్ కుటుంబానికి..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ఐకన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకున్న ఘటన.విషాదాన్ని మిగిల్చింది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ తొమ్మిదేళ్ల బాలుడు శ్రీతేజ్.బ్రెయిన్ డ్యామేజ్‌కు గురయ్యాడు.సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. తొమ్మిది సంవత్సరాల వయస్సున్న ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. కిమ్స్ ఆసుపత్రి పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నాడు.మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ శాసన మండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న.కిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు.శ్రీతేజ్‌ను పరామర్శించారు.ఆ బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రిపోర్టులను పరిశీలించారు.సుమారు 40 నిమిషాల పాటు ఆయన ఆసుప్రతిలోనే గడిపారు.అనంతరం ఆసుపత్రి ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. ఎప్పుడు కోలుకుంటాడనే విషయాన్ని డాక్టర్లు సైతం చెప్పలేకపోతున్నారని అన్నారు.శ్రీతేజ్ బ్రెయిన డ్యామేజ్ అయినట్లు డాక్టర్లు చెబుతున్నారని పేర్కొన్నారు. తొక్కిసలాట సమయంలో మెదడు తీవ్ర ఒత్తిడికి గురి కావడం వల్ల ఆక్సిజన్ అందట్లేదని డాక్టర్లు వివరించారని అన్నారు.పుష్ప 2 సినిమాకు 1,400 నుంచి 1,500 కోట్ల రూపాయల వరకు కలెక్షన్లు వచ్చినట్లు వార్తలు వస్తోన్నాయని, ఇందులో 10 శాతం మొత్తాన్ని శ్రీతేజ్ కుటుంబానికి చెల్లించాలని తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. పోయిన ప్రాణాన్ని ఎలాగూ తీసుకుని రాలేమని, ఇంకోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల 25వ పడిపూజ





మేడిపల్లి మండలం,/బోడుప్పల్ 18 డిసెంబర్ 2024

బోడుప్పల్ అంబేద్కర్ నగర్ లోని మహంకాళి గుడిలో 25వ పడి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజ ప్రసాదం వస్త్రాలతో భజనలతో ఆత్మ ఆధ్యాత్మిక భావన లెక్కించే విధంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 12వ వార్డు 13వ వార్డు కౌన్సిలర్స్ బొమ్మ కళ్యాణ్ కుమార్ గారు, ధన గళ్ళ అనిత యాదగిరి గారు పాల్గొని స్వాముల యొక్క ఆశీర్వచనాలు తీసుకున్నారు. కిరణ్ గురుస్వామి బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పాటల భజనలతో కార్యక్రమాన్ని భక్తుపర్వశంలో నింపారు ఇంకా ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దవాళ్లు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి యొక్క ఆశీర్వాదంలో తీసుకున్నారు ఇంకా ఈ కార్యక్రమంలో గురుస్వామి కేశవ శర్మ, గురుస్వాములు మధు, విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, పేరాస్వామి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి రమణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ సీనియర్ నాయకులు చీమల మర్రి మురళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో తోటపల్లి రమణ చేరిక చర్ల మండల నాయి బ్రాహ్మణ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను అన్ని వర్గాల అర్హులైన వారందరికీ పథకాలు అందేలా కృషి చేస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం వచ్చేలా పోరాడుతానని కాంగ్రెస్ పార్టీ నుండి ప్రభుత్వం నుండి అన్ని పథకాలు ఫలాలు అందేలా నాయి బ్రాహ్మణులకు చేరేలా అందుబాటులో ఉంటానని మన నాయి బ్రాహ్మణులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని పథకాలతో పాటు పూర్తి సహా సహకారాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చారు, తోటపల్లి రమణ మాట్లాడుతూ నేను శక్తి వంచన లేకుండా నాయి బ్రాహ్మణులకు కాంగ్రెస్ పార్టీకి కృషి చేస్తానని, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చర్ల మండలం అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు మడకం పద్మ.ఇర్ప శ్రీను.విజయ నాయుడు.ఎక్కేల కుమార్ .వెంకటేశ్వర్లు పొగాకు సత్తిబాబు కోడి రెక్కల వెంకట్ శ్రీను.భాస్కర్, రాజా సర్కార్ కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నీజాయితీతో పని చేసి ప్రజల మన్ననలను పొందండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా(ఐపీఎస్) ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:






నీజాయితీతో పని చేసి ప్రజల మన్ననలను పొందాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా స్టేషన్ ఘన్ పూర్ ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనీఖీ చేసారు. తనీఖీ భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా,సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు.అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు,ఏసిపి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు,దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిషన్ అడిగి తెలుసుకోవడంతో పాటు,పెండింగ్ లో వున్న ఎస్సీ,ఎస్టీ కేసులు,ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్బంగా సబ్%-%డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు, బ్యాంకులు,ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చోరవ చూపించాలని, నేరాల కట్టడి కోసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు,నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని.చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు,ముందస్తు సమాచార సేకరణ అవసరమని,క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ,ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు.ఈ తనీఖీలో వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్,ఎ.ఎస్పీ మన్నన్ భట్,ఏసిపి భీం శర్మ,స్టేషన్ ఘన్పూర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ జి. వేణు,రఘునాథ్ పల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఐ లు వినయ్ కుమార్,రమేష్,నవీన్ కుమార్,నరేష్,శ్రవణ్ కుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరనీ రెగ్యులర్ చేయండి- ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

ప్రజా గొంతుక న్యూస్ వరంగల్ జిల్లా ప్రతినిధి:



నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగులందరని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయలేదు చేయాలని,అలాగే అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరనీ ఒక దాటి మీద తీసుకొచ్చి కార్పొరేషన్ కిందికి మార్చాలని,కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలిచి ఉద్యోగ సంఘ నాయకులతో మాట్లాడి న్యాయం చేయకుంటే త్వరలో దిశా,దశ నిర్ణయిస్తామని ఈ సభ ముఖంగా తెలియజేయడం జరుగుతుంది..ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత 25 సంవత్సరాల నుంచి అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయడం చెప్పారు,డీ.ఎస్.సి (డిస్టిక్ సెలక్షన్ కమిటీ)ద్వారా నియమితులైన జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.గత చాలా సంవత్సరాల పైగా జాతీయ ఆరోగ్య మిషన్ లో సేవలందిస్తున్నప్పటికీ ప్రభుత్వం సేవలను గుర్తించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. పారామెడికల్,నాన్ పారామెడికల్ అని 510 జీవో వల్ల చాలామంది నష్టపోయారు కావున నష్టం జరిగిన ఉద్యోగులందరికీ కూడా ఒక కొత్త జీవో విడుదల చేసి నష్టం జరిగిన ఉద్యోగులకు జీవితాలకు వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న వైద్యులకు గత ప్రభుత్వం రెగ్యులర్ చేసిందని అదే రీతిలో ఆల్ క్యాడర్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని ఒకే సంస్థలో పనిచేసిన డాక్టర్ కు రెగ్యులరైజేషన్ రెండుసార్లు చేశారు, అక్కడ పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను ఎందుకు ఎందుకు రెగ్యులరైజేషన్ చేయరు డాక్టర్లకు ఎలా వర్తిస్తది సిబ్బందికి ఎలా వర్తించదు ఇది ఎలా సాధ్యం అలా చేయకుండా అందర్నీ రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.అంతేకాకుండా రెండు దఫాలుగా హెల్త్ అసిస్టెంట్లకు కూడా ప్రభుత్వం రెగ్యులర్ చేసిందని వారిని పరిగణలోకి తీసుకొని నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం మీదనే తమ ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల జీవితాలు ఆధారపడి ఉన్నాయని,ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కరుణించి రెగ్యులర్ చేయాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మీడియా ద్వారా తెలియజేశారు.

# జిల్లా కలెక్టర్ వలిగొండ మోడల్ స్కూల్ ను సందర్శించలి.

విద్యార్థులపై దాడికి పాల్పడ్డ ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలిఎస్ఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ వలిగొండ డిసెంబర్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి.





బుధవారం రోజున ఎస్ఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వలిగొండ మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులపై దాడికి పాల్పడ్డ ప్రిన్సిపాల్ ను విచారించడం జరిగిందిఆ తర్వాత గాయపడ్డ విద్యార్థిలను. పరామర్శించిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు వ్యవసాయ కార్మిక సంఘం సహాయకార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులపై పాఠశాల ప్రిన్సిపాల్ దాడి చేసి చేయి విరగొట్టడం అనేది సరైనది కాదన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ వలిగొండ మోడల్ స్కూల్ సందర్శించి దాడికి గురైన విద్యార్థులను పరామర్శించి నిజా నిజాలు తెలుసుకొని ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలన్నారు విద్యార్థులపై దాడి జరిగి ఆరు రోజులు గడుస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన జిల్లా విద్యాధికారులు విద్యార్థులపై దాడి ఘటనను చోద్యం చూస్తున్నట్టు చూస్తున్న పరిస్థితి ఉన్నది వెంటనే డీఈవో నిర్లక్ష్యం వీడాలి ఇలాంటి ఘటనలు జిల్లాలో దురదృష్టం గా కూడా ఎక్కడ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ,వ్యవసాయ కార్మిక సంఘంలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మైసొల్ల నరేందర్ నాయకులు ఎండి.ఫర్దిన్,అజిత్,లింగస్వామి,సాయి,వినయ్ తదితరులు పాల్గొన్నారు

# కొండరెడ్ల గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పూసుకుంట గ్రామంలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనులకు మౌలిక వసతులు ముఖ్యంగా కరెంటు,రోడ్డు, వ్యవసాయానికి సంబంధించిన పనులు త్వరితగతిన ప్రారంభించి ఆ గ్రామాలలోని గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యటన సందర్భంగా గ్రామస్తులు కోరిన విధంగా రోడ్డు సౌకర్యం, పంటలు పండించుకోవడానికి కరెంటు సౌకర్యం,బోర్లు వేయడానికి ప్రతిపాదించినందున,అలాగే ఆ గ్రామంలో నీటి వసతి కొరకు తప్పనిసరిగా బోర్లు వేయించాలని, అలాగే కరెంట్ సరఫరా ఇవ్వాలని, ఐటీడీఏ ద్వారా హార్టికల్చర్ మరియు వ్యవసాయం చేసుకునే రైతులకు ఐటీడీఏ ద్వారా మోటార్లు అందిస్తామని, కరెంట్ సరఫరా చేయడానికి సబ్సిడీ 70% ఉన్నందున మిగతా 30 శాతం ఐటీడీఏ ద్వారా చెల్లించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని,బోరు, కరెంటు సౌకర్యం కలగగానే తమ పొలాల్లో ఆయిల్ ఫామ్ చెట్లు వేయించి, అంతర్ పంటలుగా జొన్న, కొండజొన్నలు, బొబ్బర్లు వేసుకునేలా వ్యవసాయ అధికారులు వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని,పూర్తిస్థాయిలో కరెంటు బోర్లు నిర్మాణం చేపట్టిన తర్వాత మునగ చెట్లు,ఇతర పండ్లకు సంబంధించిన చెట్లు వేసే విధంగా సూచించాలని అన్నారు. అధికారులందరూ సమన్వయంతో మంత్రివర్యులు చెప్పిన విధంగా వారికి కావాల్సిన అన్ని వసతులు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,కరెంటు ఎస్సీ మహేందర్ రెడ్డి,ఏడి వెంకటరత్నం,తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ మాపై పెట్టిన సస్పెన్స్ ను ఎత్తివేయాలి ముక్కెర రామస్వామి,మాలోత్ సాగర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

హంటర్ రోడ్ లో శ్రీ కన్వెన్షన్ హాల్లో గణిపాక ఓదెల అధ్యక్షతన మీడియా సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ముక్కెర రామస్వామి మాలోత్ సాగర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో కుటుంబాలను వదులుకొని పార్టీ సర్వసం అనుకొని పనిచేసినమన్నారు చెప్పుడు మాటలతో సరైన ఆధారాలు చూపలేక మమ్ములను పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పాల్పడుతున్నారని ఆర్థిక ఆరోపణలు ఉన్నాయని కక్షపూరితంగా అణగదొక్కతో గత రెండు సంవత్సరాలు నుండి పార్టీలో అంతర్గత విషయాలు ప్రశ్నించినందుకు కక్షపూర్వకంగా నోటీసులు ఇవ్వకుండా 16.12 .2024న పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మమ్మల్ని పార్టీ నుంచి బహిష్కరించారు ప్రజలు ఇచ్చిన75 లక్షల రూపాయలు ప్రజా ఉద్యమాలకు ఖర్చు పెట్టకుండా వారి సొంత ప్రయోజనాలకు ఖర్చుపెట్టిన అని అడిగినందుకు జి .నాగయ్య మమ్ములను ఇబ్బందులకు గురి చేశారు మేము పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి పార్టీని నమ్ముకొని వచ్చినందుకు పార్టీ మమ్మల్ని ఆగం చేసింది అని అన్నారు పార్టీలో ఏమి పని చేయకుండా బ్లాక్ మెయిల్ చేస్తూ కాంట్రాక్టర్ చేసుకునే వాళ్లకు ప్రాధాన్యత ఇస్తూ కష్టపడి పనిచేసే మమ్మల్ని హేళన చేస్తూ చిన్నచూపు చూస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితి దాపరించిందన్నారు ఈ ప్రెస్ మీట్ పార్టీకి వ్యతిరేకంగా పెట్టింది కాదు వ్యక్తులు కక్ష పూర్వకంగా లేనిపోని ఆరోపణలు మాపై మోపినందుకు మేము సంజయ్ చెప్పుకోవడం కోసం ఈ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది అన్నారు ఇప్పటికైనా పార్టీ రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం పునరాలోచించి మా సస్పెన్షన్ ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తున్నా.ఈ కార్యక్రమంలో ప్రత్యూష,జ్యోతి,దాసు రత్నము,మాధవి,ఎండి.మైరునిస,మార్గం లావణ్య,రఘుపతి రాఘవరెడ్డి,యాకమ్మ,యాదగిరి,మద్దూర్ శ్యాము,రవీందర్,సదానందం,ఉసిల శ్రీను,కొమ్ము లావణ్య,స్వప్న, రాజ్ కుమార్,యాకుబ్,దామర రమేషు తదితరులు పాల్గొన్నారు...

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలి

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ నేతలు చిన్న విశ్వనాథం సుతారి రాములు కోరారు బుధవారం రోజున సి.ప్రభాకర్ భవన్లో ఆరులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలని పేదల తోటి ఆర్డిఓ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే నిర్వహిస్తున్న సరియైన లబ్ధిదారులను ఎంపిక చేయుటలో నిర్లక్ష్యం చేయవద్దని పారదర్శకంగా ఉండాలని వివరించారు గత ప్రభుత్వం లో పాదయాత్రల పేరున ప్రతి వార్డులో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సర్వే జరిపి 1500 మంది అరులైన వారు ఉన్నారని వారి సర్వేలో తేల్చి చెప్పారు వారందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని కేవలం డ్రా తీసి 80 మంది వరకే ఇచ్చేసి చేతులు దులిపేసినారు ఆ ప్రభుత్వ వ్యతిరేకతతో ఓట్లలో తగిన విధంగా గుణపాఠం చెప్పారని వివరించారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే జరిపి ఇల్లు కట్టించి ఇస్తామని స్థలము ఉంటే ఐదు లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించింది సంవత్సరం గడిచిన ఇంతవరకు సరియైన లబ్ధిదారులు గుర్తించుటలో ప్రభుత్వం విఫలం చెందారని పేర్కొన్నారు సిపిఐ పట్టణ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తాము గుర్తించిన వారికి ఆరులైన పేదలుగా సర్వే జరిపి ఇవ్వాలని కోరారు ప్రధానంగా పట్టణంలోని వేసుకొని గుట్ట అర్బన్ కాలనీ మాదాపూర్ రోడ్డు కాలనీ నక్కల గుట్ట కాలనీ అన్నమయ్య గుట్ట బీసీ కాలనీ లలో చాలామందికి గత ప్రభుత్వాలు పట్టాలి ఇచ్చి వదిలేసినారు పట్టాలు తీసుకున్నవారు అక్కడ ఇండ్లని కొంతమంది నిర్మాణం చేయకుండా అమ్ముకుంటున్నారు కాబట్టి ఆ కాలనీలలో సమగ్ర సర్వే జరిపి ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న వారందరికీ ఆ స్థలము లను అర్హులైన పేదలకు కట్టుకొనుటకు లేదా కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ మాజీ కార్యదర్శి ఎద్దండి భూమయ్య సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగోరి హనుమంతు ఎస్ దేవదాస్ రామిల్ల రాంబాబు పట్టణ కార్యదర్శి ఏ న్నం రాధా సాంబార్ మహేష్ అందే రామయ్య ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు

# పట్టించుకునే నాధుడే లేడా దుర్వాసనతో విష జ్వరాలు

ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోని అధికారులు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 18 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కేసి తండా గ్రామపంచాయతీ 7 వార్డ్ డ్రైనేజ్ సమస్య చాలా తీవ్రతగా ఉంది గతంలో ఉన్న నాయకులకు ఎన్ని సార్లు చెప్పినప్పుడికి స్పందించలేరు గవర్నమెంట్ మారిన తరువాత సమస్య తీరుతుందని అనుకుంటే మరి కాస్త ఎక్కువైంది ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ అలాగే గ్రామ సెక్రెటరీకి ఎన్ని సార్లు అర్జీ పెట్టిన సమస్య పుష్కరం కాలేదు కానీ పై అధికారి కి తెలియాలని మా విన్నపంతమ ద్వారా మనవి త్వరగా ఈ సమస్యల పరిష్కరించాలని కేసి తండా గ్రామస్తులు అందరం కలిసి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం జాతావత్ లక్ష్మణ్ తండ్రి జోగ్య నాయక్ మాన్ సింగ్ నాయక్ నరేష్ నాయక్, కోక్యనాయక్, సుక్యనాయక్, గోగినాయక్, అలాగే కేసు తండా గ్రామస్తుల అందరూ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు



# డ్రగ్స్ పై శివంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.

కల్పించిన స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 18:

మెదక్ జిల్లా.శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలోబుధవారం రోజున డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నేటి సమాజంలో యువత డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని, డ్రగ్స్ పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలని శివంపేట స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బందితో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.



# కుండేకుమార్ గురుస్వామి మహా పడిపూజకు చిక్కిరి శ్రీకాంత్ కు ఆహ్వానం

కుమార్ గురుస్వామి చేతుల మీదుగా శ్రీకృష్ణ భగవద్గీతను చిక్కిరి శ్రీకాంత్ కి అందజేశారు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 18 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో ఈనెల 21వ తేదీన అనగా శనివారం రోజున శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ శ్రీ బుక్క కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ జరుగును కావున గ్రామస్తులు అందరూ తప్పక విచ్చేసి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థన.అన్నప్రసాద ప్రభువు :- కుండే దామోదర రేవంత్ ముఖ్య అతిథిగా శ్రీ బుక్క కిట్టు గురుస్వామి, కుండే వెంకటేష్ గురు స్వామి, శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి, భాగం కృష్ణ గురుస్వామి, జంగి రెడ్డి గురు స్వామి భజన మండలి, కుండే లక్ష్మమ్మ నరసింహా గార్ల ఆశీస్సులతో...... పూజ స్థలం:- పెద్దపులి నాగారం మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లా 21 తారీకు శనివారం రోజున మహా పడిపూజ కార్యక్రమం ప్రారంభం అవుతుంది

## ఘనంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్18) సూర్యాపేట:



మున్సిపల్ ఫ్లోర్ లీడర్, ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు కక్కిరేణి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు.అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తారని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ వేడుకలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 41వ డివిజన్లో మున్సిపాలిటీ సిబ్బందికి స్వేటర్స్,రగ్గులు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ తూర్పు నియోజకవర్గం 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ నివాసంలో మున్సిపల్ సిబ్బందికి షెటర్లు,రగ్గులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది మరియు జవాన్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జువాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన జగిత్యాల జిల్లా మరియు కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో బుధవారం రోజున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు ఎన్నికల్లో గెలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపి యూత్ కాంగ్రెస్ నాయకులని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల అధ్యక్షుడు కొంతం రాజం, జగిత్యాల జిల్లా జనరల్ సెక్రటరీ కట్కం చంద్ర శేఖర్, మూసీన్,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్,నియోజక వర్గ ప్రధాన కార్యదర్శులు కరిపెల్లి అజయ్, కాశిరెడ్డి వెంకట్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్,ఎం.డీ రీజ్వన్ పాషా, చిట్యాల సందీప్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల కోసం ఉచిత వైద్య శిబిరం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 18:



దివ్యాంగుల కోసం డిసెంబర్ 20న మెదక్ జిల్లా ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రోజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉచిత వైద్య శిబిరంలో 9 మంది నిష్ణాతులైన వైద్యులచే దివ్యాంగులకు మెరుగైన చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రోజ్ కోరారు.



# ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘము మద్దతు లేదు.

శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్,డిసెంబర్ 18:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఎస్సీ వర్గీకరణకు మద్దతు లేదని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకులు ఎం. కిషన్,షేక్ అబ్దుల్ అజీజ్,ప్రభుదాస్ ఎం.సుధాకర్,పద్మ రావులు అన్నారు.మండల కేంద్రమైన శివంపేటలో వారు మాట్లాడుతూ మాల మాదిగల ఎస్సి వర్గీకరణ వద్దు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకమని వారన్నారు మాల మాదిగలు ముద్దు ఎస్సీ వర్గీకరణ వద్దు అంటూ వారు అన్నారు. వారి వెంట అంబేద్కర్ సంఘ నాయకులు కృష్ణ,బై. పోచయ్య,సంజీవులు నాయకులు తదితరులు ఉన్నారు.

# ఛలో రాజ్ భవన్ ను జయప్రదం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 18 చిక్కిరి.శ్రీకాంత్

టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరసన ర్యాలీని విజయవంతం చేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు.మీ సేవకుడు...కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి - కేఎల్ఆర్ అధానీపై వైఖరి ఏంటో చెప్పకుండా బీఆర్ఎస్ ంబీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు.మణిపూర్ అల్లర్లు, హింసపై ప్రధాని మోడీ క్షేత్ర పర్యటన చేయాలని కాంగ్రెస్ డిమాండ్.

# జూలూరుపాడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బాధావతు రవి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కరావాలని, అత్యవసర సమయాలలో 100 కు ఫోన్ చేయాలని,పేకాట,గుట్కా, మట్కా,అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కు పాదం మోపుతామని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలందరూ సహకరించాలని తెలియజేసినారు.ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు కూడా సహకరించి, మెరుగైన సమాజం కోసం తమ వంతు తోడ్పాటు అందించాలని కోరుకుంటూ జూలూరుపాడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బాధావతు రవి అన్నారు.ఏ సమస్య అయినా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని అలాగే 100 కి డయల్ చేయండి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## కోరుట్ల సి.ఐ,ఎస్సై లను మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన జగిత్యాల జిల్లా,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున కోరుట్ల సీఐ,ఎస్సైలను మర్యాద పూర్వకంగా కలిశారు...ఈ సందర్భంగా గా కోరుట్ల సీఐ,ఎస్సై లు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు సీఐ, ఎస్సై లకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జనరల్ సెక్రటరీ కట్కం చంద్ర శేఖర్, మూసీన్,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్,నియోజక వర్గ ప్రధాన కార్యదర్శులు కరిపెల్లి అజయ్, కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, కడకుంట్లా గంగాధర్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్,ఏం.డీ రీజ్వన్ పాషా, చిట్యాల సందీప్ ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అయ్యప్ప దేవాలయంలో పదునెట్టాంబడి పూజ చేసుకోవడం నా అదృష్టం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప 18 వ పదునెట్టంబడి మహా పడిపూజను కందుల యాదయ్య గురు స్వామి - అండలు కుమారుడు నరేష్ నిర్వహించారు ఈ మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి కర కమలంలచే పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి వారీ 18వ శబరి యాత్ర చేయడం సామాన్య మానవులకు సాధ్యమయ్యే పని కాదు శ్రీధర్మశాస్త్ర హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉంటేనే సాధ్యమని అన్నారు ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడుస్తూ ప్రజల పట్ల ప్రతి జీవి పట్ల ప్రేమానురాగాలు అందిస్తూ మళ్లీ తప్పులు చేయకుండా జీవనం గడపాలని కోరినారు మహా పడిపూజ చేసిన కందుల యాదయ్య గౌడ్ గురుస్వామి గారు మాట్లాడుతూ 36 సంవత్సరాల క్రితం మొదటిసారి అయ్యప్ప మాల వేసుకున్నాను నా 18వ శబరి యాత్ర పూర్తి కావడానికి నాకు 36 సంవత్సరాలు పట్టింది అయ్యప్ప స్వామి ఆగ్రహం లేనిదే ఇది నాకు సాధ్యం కాలేదుచౌటుప్పల అయ్యప్ప దేవాలయంలో 18వ పదినెట్టాంబడి పూజ చేసుకోవడం నా అదృష్టం అయ్యప్ప నామం శరణమయ్యప్ప అని అయ్యప్పనామస్మరణ చేయకపోతే శబరిమల అయ్యప్ప స్వామి దర్శన భాగ్యం కలగదు ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా అయ్యప్ప మాల వేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయం ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ కందుల వెంకటేశం నల్లంకి శ్రీనివాస్ గౌడ్ శేఖర్ గౌడ్ కామిశెట్టి శ్రీనివాస్ గుప్తా చిదుగుళ్ల లింగస్వామి పిల్లి శేఖర్ కుంటల శశికాంత్ ఉస్కగుల నాగరాజుగౌడ్ బోరేం దయాకర్ రెడ్డి దేప అనిల్ పల్సం రాజేష్ గౌడ్ పాశం కృష్ణ శ్రీశైలం యాదవ్ కొలను రాందాస్ దోర్నాల పాండు కదారి నరసింహ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీ భవాని కీర్తిని పరామర్శించిన ఖమ్మం జిల్లా ఎమ్మెస్ ఎఫ్అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



దానవాయిగూడెం బీసీ గురుకుల హాస్టల్ లో ఎలుకలు కరిచి అస్వస్థతకు గురైన విద్యార్థిని లక్ష్మిభవానీని ఖమ్మంలో ప్రముఖ హాస్పటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థిని తోరత్నాకర్ మాదిగ మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న సౌకర్యాలు మరియు అక్కడ ఆహారం మౌలిక సదుపాయాలు శుభ్రత గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ సంక్షేమ హాస్టల్ లో మరియు గురుకులాల్లో చదువుతున్న మా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలను అధ్వానంగా వదిలి వేయటంతో ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి అర్థమవుతుంది.కాబట్టి ప్రభుత్వ పెద్దలు మరియు ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ప్రత్యేకంగా దళిత వర్గాల నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు గురుకులాల వ్యవస్థను ప్రక్షాళన చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ విద్యార్థులు యొక్క భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలకు ఏదైనా ఇబ్బంది అయితే ఎమ్మెల్యేలు, మంత్రులు మరియు ప్రజాప్రతినిధుల పిల్లలు ఏ విధంగా అయితే కార్పొరేట్ తరహా వైద్యం పొందుతారో అదే విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మరియు ఓసీలలో ఉన్న పేద వర్గాల పిల్లలందరికీ మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాక గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి దానిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గురుకుల పాఠశాలలో మరియు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. విద్యార్థిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిన వారిలో ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల ఎంఎస్ఎఫ్ నాయకులు కొత్తపల్లి సాయి మాదిగ, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో రాణించాలి

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్






తెలుగు యువత నాయకుడు పొగాకు జయరాం. పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం. యువత రాజకీయాల రాణించడం ద్వారా రాబోయే తరానికి బలమైన నాయకత్వాన్ని అందించవచ్చని తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకుడు పొగాకు జయరాం, ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో తెలుగు యువత జిల్లా నాయకుడు భాగం రాకేష్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంటరీ స్థాయి తెలుగు యువత సమావేశం నిర్వహించడం జరిగినది. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీకి పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని,యువత రాజకీయాల్లో రాణించడం ద్వారా బలమైన నాయకత్వాన్ని తయారు చేయవచ్చని,అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమంలో యువత చురుగ్గా పాల్గొనాలని, 2029 సంవత్సరంలో తెలంగాణలో అధికారం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు యలమంచిలి శివ చౌదరి,రావుట్ల సత్యనారాయణ, నందమూరి సత్యనారాయణ, భాగం రమేష్,నున్న తాజుద్దీన్,తెలుకుంట శ్రీను, తుళ్లూరు కొండలరావు,పాపినేని వెంకటయ్య,మైనేని రవి కుమార్,మండేపూడి గోర్కే,గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు, మందా నరేందర్, పారా వెంకటేశ్వరరావు,మరీదు బరకయ్య, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం...బాధిత కుటుంబాన్నిపరామర్శించినశ్రీరాములుఅందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 18 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ లో నివాసం ఉంటున్న ముదిగొండ రాములు కూతురు లక్ష్మీ ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు పొగ వెలువడ్డాయి ఇంట్లో ఉన్న ఆహార ధాన్యాలు, ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి ఇట్టి విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాముల యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని దగ్ధమైన ఇల్లును సందర్శించారు. అనంతరం శ్రీరాములు బాధిత లక్ష్మీ ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి గారు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు, బడంగ్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి గారు, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్రవణ్ కుమార్ యాదవ్, రాజ్ కుమార్, సతీష్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానిస్తారా?

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించడన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు బుధవారం రోజున నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో ఈరోజు అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమైనవని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఈరోజు అమిత్ షా కేంద్ర హోం మంత్రి కాగలిగేర అనే విషయాన్ని మరిచిపోవద్దని అన్నారు బిజెపి నాయకులకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని వారికిఉన్నదల్లా మనువాద సంస్కృతి మాత్రమేనని జువ్వాడి కృష్ణారావు అన్నారు బిజెపి నాయకులు రాచరిక పాలన కోరుకుంటున్నారని రాజులు కాకుండా ప్రజలు పాలకులుగా మారే వ్యవస్థ భారత రాజ్యాంగం కల్పించిందని రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పట్ల బిజెపి నాయకులకు చిన్నచూపు ఉందని అన్నారు భరత జాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అంబేద్కర్ అని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ విలేకరుల సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రణయ్,హరీష్ అజయ్,రాజేష్ ,సందీప్, రిజ్వాన్, వెంకటరెడ్డి , మేకల నరసయ్య, తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో జరిగే మహా పడిపూజకు హిందూ సోదరులందరికీ ఆహ్వానం కుండే కుమార్

ఈనెల 21వ తేదీ శనివారం రోజున ఉదయం 9 గంటలకు ప్రారంభం

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 18 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో ఈనెల 21వ తేదీన అనగా శనివారం రోజున శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ శ్రీ బుక్క కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ జరుగును కావున గ్రామస్తులు అందరూ తప్పక విచ్చేసి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థన. అన్నప్రసాద ప్రభువు :- కుండే దామోదర రేవంత్ ముఖ్య అతిథిగా శ్రీ బుక్క కిట్టు గురుస్వామి, కుండే వెంకటేష్ గురు స్వామి, శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి, భాగం కృష్ణ గురుస్వామి, జంగి రెడ్డి గురు స్వామి భజన మండలి, పెద్దపులి నాగారం లో ఉన్న ప్రతి హిందూ సోదరులందరూ కూడా శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మహా పడిపూజ కి ప్రతి ఒక్కరూ రావలసిందిగా విజ్ఞప్తి కుండే లక్ష్మమ్మ నరసింహా గార్ల ఆశీస్సులతో...... పూజ స్థలం:- పెద్దపులి నాగారం మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లా 21 తారీకు శనివారం రోజున మహా పడిపూజ కార్యక్రమం ప్రారంభం అవుతుంది

# ఇటలి దేశము అమ్మయి ఇండియా దేశము అబ్బయిని పెద్దల సన్నిధిలో పెళ్లి చేసుకున్న యువతరం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ప్రేమ ఖండంతరాలు దాటిన మూడు ముళ్ళ బంధంతో వారిని ఒకటి చేసింది. పవిత్ర ప్రేముకు చిహ్నంగా ఇటలి దేశము అమ్మయి ఇండియా దేశము అబ్బయిని మను వాడిన సంఘటన బుధవారం వరంగల్ నగరం లో చోటు చేసుకుంది. ఉద్యోగం చెస్తు వారిద్దరు ప్రేమలో పడ్డారు ఖండాలు వెరైన ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఇంట్లో ఒకరిని ఒకరు ఒప్పించి క్రైస్తవ సంప్రదాయ ప్రకారం వివాహం చేసుకున్నారు.వరంగల్ నగరంలోని దేశాయిపేట లో ఓయాసిస్ కాలనికి చెందిన కోడెపాక సదానందం ప్రసన్నరాణి దంపతుల ఏకైక కుమారుడు సూర్య ప్రీతం లండన్ దేశంలో సాఫ్ట్వేర్ ఉన్నత విద్య కోసం 5 సంవత్సరాల కిందట వెళ్లారు అక్కడ ఉద్యోగం స్థిరపడ్డారు తనతో పాటు ఇటలి దేశానికి చెందిన జెన్నిపేటలోని మోనిక పేటలోని దంపతుల కుమార్తె మార్తా పేటలోని ప్రేమలో పడ్డారు.. ఒకరినోకరు అర్థం చేసుకొని పెద్దలను ఒప్పించారు. వరంగల్ నగరంలో దేశాయిపేట సి.ఎస్.ఐ. చర్చ లో కుటుంబ సభ్యులు సమీక్షలో బుధవారం అట్టహాసంగా వివాహం చేసుకున్నారు. అనంతరం వెంకటేశ్వర గార్డెన్స్ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన విందుకు నగరంలో పలువురు రాజకీయ నాయకులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల హరినామ సంకీర్తనలో పాల్గొన్న శ్రీరామదాసు భజన మండలి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 18




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం హిందూ ధర్మ ప్రచార పరిషత్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పత్తిపాక గ్రామానికి చెందిన శ్రీరామదాసు మహిళా భజన మండలి భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీరామదాసు భజన మండలి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాందాడి రాజు మాట్లాడుతూ అఖండ హరినామ సంకీర్తన దాదాపు మూడు గంటల పైన భజన చేయడానికి సమయం కల్పించడం స్వామివారి దర్శనంలో పాల్గొనడం జరిగిందని భజన కీర్తనల వల్ల భక్తి భావం పెరిగి మానసిక ప్రశాంతత లభిస్తుందని ఈ అవకాశం కల్పించిన హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జ వరంగల్ జిల్లా ప్రోగ్రాం నిర్వహణ అధికారి శ్రీరామ్ రెడ్డి కృష్ణమూర్తికి మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాన్యకు సిద్దేశ్వర స్వామికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము ఈ కార్యక్రమంలో మహిళ భజన మండలి భక్తులు పాల్గొన్నారు



## చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు:-రాయపురం సాంబయ్య

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

చలో రాజభవన్ కార్యక్రమం ఏఐసిసి ఆదేశం మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు,మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,షబ్బీర్ అలీ,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన సంఘాలు,మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శుభకార్యానికి హాజరైన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 18:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన బుర్ర సత్యనారాయణ గౌడ్ కూతురు ఫంక్షన్ కు హాజరైన ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ హెడ్ కానిస్టేబుల్ జన్మల నెల్లూరు, జనుముల గణేష్,పిల్లి వెంకటయ్య, కానిస్టేబుల్ నరసింహులు,బాచంపల్లి నరసింహులు,మాజీ వార్డ్ మెంబర్ కరుణాకర్ రెడ్డి,కుమ్మరి నాగరాజు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అనిత రెడ్డి

అనంతరం నిర్మాణ దశలో ఉన్న రామాలయ గుడిని సందర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామంలో అన్ రెడ్డి సువర్ణ రామి రెడ్డి ?మాజీ ఎంపీటీసీ? నూతన గృహప్రవేశానికి హాజరై సత్యనారాయణ స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకుని వారికుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,అనంతరం దుబ్బచెర్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయం పరిశీలించారు మాజీ మంత్రివ మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పి.ఎ.సి.ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 18 చిక్కిరి శ్రీకాంత్

ఆటోడ్రైవర్లకు సంఘీభావంగా ఆటోల్లో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుఇప్పటివరకు 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే ఆత్మహత్య చేసుకున్న ఆటోడ్రైవర్ల జాబితాను ఇచ్చాముఅయినా రాష్ట్ర ప్రభుత్వానికి దున్న పోతు మీద వాన పడ్డేట్టే ఉంది. ఆటోడ్రైవర్ల కు సంవత్సరానికి ఇస్తామన్న పన్నెండు వేలు వెంటనే ఇవ్వాలిఆటోడ్రైవర్లు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దు. బీఆర్ఎస్ పార్టీ మీ కోసం పోరాడతాం.






## వాహనాల తనిఖీ నిర్వహించిన ఎస్సై జి అశోక్ రెడ్డి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఎస్సై జి. అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మడక గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు,ఎస్సై జి. అశోక్ రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 18:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన బుర్ర సత్యం గౌడ్ సప్న దంపతుల కూతురు శుభకార్యం తూప్రాన్ మండలంలోని ఘనపూర్ జిఎం గార్డెన్ లో జరిగిన వేడుకకు హాజరైన శివంపేట మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,ఈ కార్యక్రమంలో పిల్లుట్ల బిఆర్ఎస్ గ్రామ వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్ పాల్గొనడం జరిగింది.



## సీనియర్ నాయకులు బషీర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన శ్రీరాములు

మైనార్టీ మోర్చా సీనియర్ నాయకులు మంచి నాయకుడిని కోల్పోయాం శ్రీరాములు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 18 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ బిజెపి మైనారిటీ మోర్చా సీనియర్ నాయకులు బషీర్ అనారోగ్య కారణంగా మరణించడంతో ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ బషీర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు బషీర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఫరీద్, బిజెపి మండల అధికార ప్రతినిధి ఎల్లంపల్లి మల్లేష్, యువమోర్చా నాయకులు నరేష్, చింటూ, మైనారిటీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నేత్రదాత యంబాడి రామయ్య కుటుంబానికిజ్ఞాపిక అందజేత

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల గ్రామంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి ఆధ్వర్యంలో బుధవారం నేత్రదాత ఎంబడి రామయ్య సంస్మరణ సభను పురస్కరించుకొని వారి కుటుంబానికి జ్ఞాపికను అందజేశారు,ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ,,ఎందరో నేత్ర,అవయవ లేమి బాధితులకు కొత్త జీవితాలను ప్రసాదిస్తూ వైద్య పరిశోధనకు శరీరదానం చేయించడం గొప్ప విషయమని అన్నారు,ఈ కార్యక్రమంలో మల్లేశం మేరుగు సారంగం,క్యాతం వెంకటేశ్వర్లు, వేణు. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి కోర్స్ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ఐ.టి.ఐ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం నందు ప్రవేశం కొరకు బ్రిడ్జి కోర్స్ చేయడానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. 60% మార్కులతో ఐ.టి.ఐ రెండు సంవత్సరాల కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు మాత్రమే చేసుకోవలెను. ఈ కోర్సు లో చేరడానికి జనవరి 30 వరకు ఎంపిక ఐ.టి.ఐ మార్కులు మరియు మెరిట్ ప్రాతిపాధికన జరుగును. ఇట్టి అవకాశాన్నిసద్వినియోగ పరుచుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్ / కన్వీనర్ శ్రీ. బుసిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపినారు.వివరాల కొరకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ నందు సంప్రదించగలరు .

## తిరుమలకు పాదయాత్రగా బయలుదేరిన గోవిందా స్వాములు

పాదయాత్ర ను ప్రారంభించిన పిసిసి సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



పట్టణానికి చెందిన గోవింద మాలధారుల తిరుమల పాదయాత్రను పిసిసి సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఉదయం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నమయ్య రాము, కోడి శివయాదవ్ ఇరుముడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొప్పుల వేణారెడ్డి హాజరై మాట్లాడారు గోవిందామాలధారులు 21రోజులు పూజలు చేసి 20రోజుల పాటు 600 కిలోమీటర్లు సూర్యాపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు గోవిందామాల భక్త బృందం కాసం రాము, యాదగిరి, హరీష్ లు పాదయాత్ర చేస్తున్నారని వారు క్షేమంగా వెళ్లి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్,పందిరి మల్లేష్,ఆలేటి మాణిక్యం, యలగబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయండి ..జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి. డిసెంబర్ 18.24.కరుణాకర్.



ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రామా రెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ళ సర్వే కు సంబంధించిన యాప్ లో లబ్ధిదారురాలు యొక్క సమాచారం, ప్రస్తుతం ఇంట్లో నివసిస్తున్న ఫోటో, భూముల వివరాలు, కుటుంబ వివరాలు, వితంతువులు, దివ్యాంగులు ఉంటే వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ 20 నుండి 30 ఇండ్ల వరకు సర్వే చేయాలని తెలిపారు. సర్వే పనులను వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల బస్తాలను ఎత్తుకెళ్లి దొంగలు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 18

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో వసంతపూర్ గ్రామానికి చెందిన సదాశివశంకర్ అనే రైతు తన పొలంలో 18 బస్తాలను దొంగలు ఎత్తుకెళ్లారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు వివరాల్లోకి వసంతపూర్ గ్రామానికి చెందిన సదాశివ శంకర్ అనే రైతు తన పొలంలో పండిన వడ్లను ఆరబోసి బస్తాలలో నింపుకొని అక్కడే ఉంచి మరు తెల్లారి తీసుకెళ్దాం అనుకొని పొలం వద్దే పెట్టాడు తెల్లారి చూసేసరికి తన 18 బస్తాలను ఎవరో ఎత్తుకెళ్లారని ఏం చేయాలో అర్థం కాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఇట్టి బస్తాలు విలువ 27 వేల రూపాయలు ఉంటుందని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దొంగలు ఎత్తుకెళ్లేసరికి సదాశివ శంకర్ రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

# కార్పొరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





రామగుండం కార్పొరేషన్ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తిపన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.నగరంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ సరఫరా చేసే విధంగా పనులను ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని, ఫిబ్రవరి నుంచి కనీసం 10 సంవత్సరాల వరకు రామగుండం పురపాలక సంస్థకు ఎటువంటి కరెంట్ బిల్లు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నగరంలో కోటి 25 లక్షలతో చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.కార్పొరేషన్ పరిధిలో ఇప్పటి వరకు నిర్దేశించుకున్న లక్ష్యంలో 49% ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందని, రాబోయే మార్చి నాటికి కనీసం 95 శాతం ఆస్తి పన్ను వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ లు సోమవారం నుంచి వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని , రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్పొరేషన్లు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట డిసెంబర్ 18



శాయంపేట మండలం కేంద్రంలో పార్లమెంట్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ నిండు సభలోఅవమానించడం దుర్మార్గమని తక్షణమే కేంద్ర హోం మంత్రి క్షమాపణ చెప్పాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ పార్లమెంట్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో మాట్లాడుతూ ఈ దేశంలో ప్రతి పౌరుడు అంబేద్కర్ నామ జపం ఇప్పుడు ఇది ఫ్యాషన్ అయిపోయిందని,అన్నిసార్లు అంబేద్కర్ నామ జపం చేసే బదులు దేవుడు పేరును స్మరిస్తే ఏడు జన్మల పాటు స్వర్గ ప్రాప్తి పొందేవారని నీచమైన మాటలుమాట్లాడరని అన్నారు.అంబేద్కర్ పై మాట్లాడిన మాటలు,చేసిన విమర్శలు వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ దేశంలో మెజారిటీ ప్రజలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని,అంబేద్కర్ ని గౌరవిస్తుంటే బిజెపి ప్రభుత్వం, మంత్రులు ఇంత నీచంగా ప్రవర్తించడం సరైనది కాదని తెలిపారు.సబ్బండ వర్గాలకు రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించి, ప్రతి పౌరుడు స్వేచ్ఛాయుతంగా సమానత్వంతో, సోదర భావంతో, జీవించే విధంగా రాజ్యాంగం అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ను, అధికార బలంతో,మతోన్మాద రాజకీయాలు చేస్తూ అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు చేసి రాబోయే కాలంలో తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు మారపెల్లి విజయ్ కుమార్,మారపెల్లి సుధాకర్, బిఎస్ఎస్ పరకాల డివిజన్ కన్వీనర్ బొల్లపెల్లి ప్రసాద్, పుల్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలి.

పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న నారాయణ, విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయంగా మారి విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకుంటుంది.విచ్చలవిడిగా ఏర్పాటు అయిన కార్పోరేట్ నారాయణ విద్యాసంస్థల దోపిడీ వ్యవహారం. పేద, మధ్య తరగతి విద్యార్థులే లక్ష్యంగా చేసుకొని వారి వద్ద లక్షల రూపాయలు దండుకుంటునాయి. ఇలాంటి కార్పోరేట్ వ్యవస్థలు ఆర్థికంగ, మానసికంగ విద్యార్థులను ముప్పు తిప్పలు పెడుతున్నాయి. ఉజ్వల భవిష్యత్ ఉండాల్సిన నవ యవ్వన బాల మొగ్గలని, ర్యాంకుల పేరిట ఒత్తిడికి గురి చేసి ఆత్మహత్యలకు పాల్పడేలా ప్రేరేపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం వందల మంది విద్యార్థులు చనిపోతున్నారని అయినా కూడా ఈ ప్రభుత్వం ఈ విద్యాసంస్థలు వేసే కుక్క బిస్కెట్ల మీద ఆశపడి, ఆధారపడడం వలన వీటి మీద నియంత్రణ కరువైంది. తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రించేందుకు ఫీజుల నియంత్రణ కమిటీ లేదా చట్టాన్ని తీసుకొచ్చి ఈ విద్యాసంస్థలని నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నారాయణ విద్యా సంస్థలను రద్దు చేయాలని అలాగే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నారాయణ, దోపిడి విద్యా సంస్థల నిర్వాహకులు నిబంధలకు విరుద్ధంగా సెలవు రోజు కూడా ప్రత్యేక తరగతులు కొనసాగిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు. దీనిపైన తక్షణమే జిల్లా విద్య ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.ఈ విషయంపై బాలల హక్కుల సంఘం కూడా జోక్యం చేసుకొని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు మహేష్ నవీన్ పవన్ వినయ్ ప్రవీణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి బ్యాంకు లింకేజీ రుణాలు త్వరగా పంపిణి చేయాలి. జిల్లా. కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. డిసెంబర్ 18.12.24.కరుణాకర్.





బ్యాంకు లింకేజి, శ్రీనిధి రుణాల పంపిణీ త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలనువచ్చే జనవరి 31 లోగా టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ చేపట్టాలని తెలిపారు. 250 కోట్ల రుణాలు పంపిణీ టార్గెట్ ఉందని, లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు.క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, డి. పి. ఎం. రవీందర్ పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్ధారణ చేసే పద్దతులు,పై శిక్షణ కార్యక్రమం

డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారి,

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరము నందు జిల్లాలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న లెప్రసీ నోడల్ పర్సన్స్ (సూపర్వైజర్స్) మరియు డాటా ఎంట్రి ఆపరేటర్స్ కు కుష్టు వ్యాధి నిర్ధారణ చేసే పద్దతులు, మెళకువలు మరియు "నికుష్టు 2.0" యాప్ లో డాటా ఎంట్రీ ఎలా చేయాలనే అంశాలపైన శిక్షణ కార్యక్రమము లెప్రా సొసైటీ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినదని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎవరకైనా శరీరం పై రంగు మారిన మచ్చలు ఉంటే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించేలా ప్రజలలో అవగాహన కల్పించాలని, శిక్షణలో పాల్గోన్న వారిని ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమములో లేప్రా సొసైటీ నుండి శ్రీ కామేశ్వరరావు, ప్రోగ్రామ్ అధికారి మరియు శ్రీ నరసింహ స్వామి, శిక్షకుడు పాల్గొని శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డి.పి.ఎం. ఓ. లు, లెప్రసీ నోడల్ పర్సన్లు(సూపర్ వైజర్లు) మరియు డాటా ఎంట్రీ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

## ప్రతి రోజూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ పై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు ప్రతిరోజు ఏదో ఒక సబ్జెక్టులో పరీక్ష పెట్టాలని, రాబోయే మూడు నెలల పాటు ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు, ఏడు తరగతుల విద్యార్థుల కోసం చివరి రెండు పీరియడ్లు రెమిడీయల్ క్లాసెస్ నిర్వహించాలని, ముఖ్యంగా రీడింగ్ స్కిల్ పెంచాలని, 8, 9వ తరగతి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...

## లైఫ్ సేవింగ్ టెక్నిక్ సి.పి.ఆర్. చేసి నిండు ప్రాణం కాపాడాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:ప్రజల ప్రాణాలు సంరక్షించేందుకు ఉపయోగపడే సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్పెక్టర్ బబ్లు విశ్వాస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన సిపిఆర్ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, సిపిఆర్ ప్రక్రియ పై ప్రతి ఉద్యోగి అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఎన్.డి.ఆర్.ఫ్ సిబ్బంది విపత్కర పరిస్థితుల్లో సేవలు అందిస్తారని అన్నారు. ఇటీవల కాలంలోఆకస్మికంగా గుండెపోటు వచ్చి చాలామంది మరణిస్తు న్నారని, యువకులు కూడా గుండెపోటుతో మరణించడం విషాదకరమని, ఆకస్మిక గుండెపోటు సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు సంరక్షించే అవకాశాలు 50 శాతం మెరుగవుతాయని అన్నారు.సిపిఆర్ చేసే విధానం, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఎన్.డి.ఆర్.ఎఫ్ అవగాహన కల్పిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన పెంచుకొని ఇతరులకు తెలియజేయాలని, సిపిఆర్ చేసి ఒక మనిషిని కాపాడడం వల్ల వారి కుటుంబానికి సైతం మేలు చేసిన వారవుతామని తెలిపారు.సిపిఆర్ చేసే విధానంపై కార్యక్రమంలో విపులంగా ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స పెక్టర్ బబ్లూ విశ్వాస్ వివరించారు. దేశంలో జరిగే విపత్కర పరిస్థితుల్లో ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు పనిచేస్తాయని అన్నారు. అపస్మారక దశలో ఉన్న వ్యక్తిని ముందుగా సమతులంగా ఉన్న నేలపై వెల్లకిలా పడుకోబెట్టాలని, తర్వాత ఆ వ్యక్తి గడ్డాన్ని కొద్దిగా ఎత్తి పట్టుకోవాలని, దీనివల్ల శ్వాసక్రియ సాఫీగా సాగే వీలుందని, ఆ పై తల దగ్గరబెట్టి ఊపిరి తీసుకుంటున్నది లేనిది నిర్ధారణ చేసుకోవాలని, ఊపిరి తీసు కోవడం లేదని తెలిసిన తర్వాత ముక్కు రెండు రంధ్రాలను మూసివేసి నోట్లో నోరు ఉంచి గాలి ఊదాలనీ, ప్రాణం ఉన్నట్లు కదలిక కానీ, ఊపిరి తీసుకోవడం లేని సందర్భంలో ఛాతీపై ఒత్తిడి కలిగించేందుకు సిద్ధం కావాలని, ఛాతీ ఎముక క్రిందుగా మధ్యలో రెండు చేతులను ఉంచి క్రిందికి నొక్కడం, పైకి వదలడం చేయాలనీ, ఒకవైపు సి.పి.ఆర్. చేస్తూనే మరో ప్రక్క అంబులెన్స్ వాహనం తెప్పించాలని, సి.పి.ఆర్. లో చేతితో కంప్రెషన్ మొదలు పెట్టిన తర్వాత 100 నుండి 120 వరకు ప్రతి నిమిషానికి చేయాలనీ, ఇలా అంబులెన్స్ వచ్చే వరకు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగాం జిల్లా, బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో మృతి చెందిన పిట్టల చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సహాయంగా పోతుల రాములు యాదవ్ 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది .వీరి వెంట కోక్కలకొండ బాబు, బుడిగే రామచంద్రం, నీల పాపయ్య ,వస్పరి నర్సింలు ,శ్రీపతి అనిల్ ,పిట్టల కనకయ్య ,మామిడి ఐలయ్య, నరసింగ ఎల్లేష్ ,మంత్రి సిద్ధులు, తీగుళ్ల బాబు ,సారమైన యాదయ్య, పిట్టల సత్తయ్య ,పేర బోయిన బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సొసైటీ జాయింట్ సెక్రటరీగా గుర్రపు బాలరాజు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘానికి జాయింట్ సెక్రటరీగా గుర్రపు బాలరాజు హరిహర కళాభవన్లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంగం పదవి ప్రమాణ స్వీకారోత్సవ లో భాగంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుర్రపు బాలరాజు మాట్లాడుతూ... నాపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ లో అవకాశం కల్పించిన వల్లకాటి రాజకుమార్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడికి, సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. చేనేత కార్మికులు పద్మశాలి కులస్తులందరికీ సామాజిక ఆర్థిక అసమానతలు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని వారందరికీ వచ్చే విధంగా అవగాహన కల్పిస్తూ కృషి చేస్తా అన్నారు. చేనేత కార్మికులందరి పిల్లలందరికీ ఉన్నత విద్యలను అభ్యసించే దానిలో సంక్షేమ పథకాలు అందించడానికి ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాపేల్లి వెంకటేశ్వర్లు, మచ్చ నరేందర్, గణపురం వెంకటేష్, మచ్చ నగేష్, వేముల మురళి, బేతి కృష్ణమూర్తి, మంగళపల్లి కృష్ణమూర్తి, వల్లాల శ్రీనివాస్, కుడికాల లక్ష్మణ్, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బిల్లు లు ఇవ్వకుండా బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులను ఇబ్బంది పెట్టింది...

### చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం లోనే..

### జనగామ మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంతెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్లను మోసం చేసి వారి ఆత్మహత్యలకు కారణమైంది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే అని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానని వారి కుటుంబాన్ని మాత్రమే బంగారు కుటుంబంగా చేసుకున్నారని అన్నారు. సర్పంచులకు బిల్లులు ఇస్తామని చెప్పి వారితో పని చేయించి వారికి బిల్లులు ఎగ్గొట్టి ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తామని చెప్పి వారికి నిధులు ఇవ్వక వారి ఆత్మహత్యలకు కారణమైంది కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో గత ఎన్నికల్లో చెప్పిన విధంగా సంవత్సరంలోపే 6 గ్యారంటీలు అమలు చేసి ఇది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం నిరూపించుకుందని అన్నారు. రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలుస్తుంది అని అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ చేస్తామని చెప్పి పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల ప్రజల ఓట్లను దండుకొని వారిని మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తుందని అది కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారితోనే సాధ్యమని అన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు కూడా చెల్లించేది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వమే అని గౌరవ మంత్రివర్యులు సీతక్క చెప్పడం జరిగిందని అన్నారు.

